Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India Presents............

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011 Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 | ZIV - SIVAN 5770 (MAY 2009) | PAGES:4 | ISSUE 137

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# ప్రార్థన - విజ్ఞాపన ప్రార్థన

*- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ*

ప్రార్థన బహు బలమైన ఆయుధం. ఇది ఒక విన్నపం, మొఱ్ఱ, లేక ఆపదలో కేకవంటిది. ఆర్తనాదం, గోజాడుట, మొ॥గునట్లుగా చెప్పుకోవచ్చును. ఎనోషు ద్వారా యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనదని ఆది 4:26 తెలియపరుస్తుంది. భక్తులు బలిపీఠములు కట్టి ప్రార్థించడం మొదలెట్టారు. ప్రార్థనా వీరులు ఎందరో ఉన్నారు. (ప్రార్థనా గోపురాలు కావు) ప్రార్థనలలో పోరాడిన భక్తులను బైబిల్లో చదువవచ్చును (కొలస్సీ 4:12) బలహీనులు, వాక్చాతుర్యం లేనివారు, వాక్యం ఎరుగని వారు సహితం ప్రార్థన ద్వారా బహు బలమైన కార్యాలను జరిగించుకున్నవారు ఉన్నారు. వ్యక్తిగతంగా ప్రార్థన చేసుకున్న వారున్నారు. వ్యక్తులకోసం మధ్యవర్తులుగా ప్రార్థన చేసినవారు ఉన్నారు.

| | |
|---|---|
| 1. అబ్రహాము లోతు కొరకు | ఆది 18:23-33, 19:29 |
| 2. మోషే జనాంగం కొరకు | నిర్గమ 32:10-14 |
| 3. యిర్మీయా ప్రజలకొరకు | యిర్మీయా 9:1 |
| 4. యోబు వారి కుమారుల కొరకు | యోబు 1:5 |
| 5. సౌలు ఒనేసిము కొరకు | ఫిలెమోను 1:18,19 |
| 6. విశ్వాసియైన భర్త అవిశ్వాసియైన తన భార్య కొరకు | 1 కొరింధి 7:14, |
| 7. విశ్వాసియైన భార్య అవిశ్వాసియైన తన భర్త కొరకు | 1 కొరింధి 7:14, |
| 8. హాగరు ఇష్మాయేలు కొరకు | ఆది 21:14-19 |
| 9. ద్రాక్షతోట యజమాని ద్రాక్షతోట కొరకు | లూకా13:6-9 |

విజ్ఞాపన ప్రార్థనలు చేసారు. ఆఖరికి మనం శారీరకంగా బలహీనులుగా ఉన్నప్పుడు మనలో ఉన్న ఆత్మ మనకొరకు మూలుగుతూ విజ్ఞాపన చేస్తున్న విషయం మరువరాదు. రోమా 8:26,27; విజ్ఞాపన ప్రార్థన ద్వారా ప్రార్థన చేయనివారు, పరమతండ్రిని ఇష్టపడనివారు, ఆయన చిత్తానికి లొంగనివారు సహితం ఆయన కాపుదల కలిగి ఉంటారు. *ఎంతోమంది భక్తిహీనులు ఈ రోజు సంతోషంగా కాలం గడుపుతున్నారంటే వారి వెనుక ఉన్న "విజ్ఞాపన ప్రార్థన" (Interceding Prayer)మాత్రమే. నరికివేయబడిన ద్రాక్షతోటలోని అంజూరపు చెట్టు ఇంకొక సం॥ము జీవం కలిగి ఉండడానికి గల కారణం ఆ ద్రాక్షతోటమాలి విజ్ఞాపన మాత్రమే.* లూకా13:6-9. విజ్ఞాపన లేని అంజూరపు చెట్టు ఎండిన సంగతికూడా చదవండి, మత్తయి 21:18-20; అబ్రహాము, ఇస్సాకు, యాకోబులను జ్ఞాపకం చేసుకొని ఇశ్రాయేలు జనాంగాన్ని ఆయన కాపాడుచున్నాడు. నోవాహు ఒక్కడే నీతిమంతుడైనను తన కుటుంబాన్ని అంతా రక్షించాడు. రాహాబు ఒక్కతే మంచిపని చేసినా తన వారిని అందరినీ రక్షించుకోగలిగింది. వేరు పరిశుద్ధమైతే కొమ్మలును పరిశుద్ధమే (రోమా 11:16) అన్నట్లు; నీవును నీ బోధ వినువారందరినీ రక్షించుకొందువని సౌలు తిమోతితో అన్నట్లు (1తిమోతి 4:16) విజ్ఞాపన ప్రార్థన చాలా విలువైనది. ప్రార్థన కేవలం వ్యక్తిగతానికే అయితే విజ్ఞాపన ప్రార్థన అనేకుల రక్షణార్థం కొరకు నిర్ణయించబడింది. మెస్సీయ మన కొరకు విజ్ఞాపన చేస్తున్నాడు. హెబ్రీ 7:23-25; పేతురు విషయంలో మెస్సీయ విజ్ఞాపన చదవండి. లూకా 22:31,32; **నా గొప్పతనం, నా నీతి నన్ను రక్షించేస్తుంది అని అనుకొనవద్దని బైబిలు బోధిస్తుంది** *(యెహోషువ 24:12 మరియు ద్వితీ 8:17; 9:4; దానియేలు 4:30)*

ప్రార్థన, విజ్ఞాపన ప్రార్థన విలువైనది గనుకనే యావె బిడ్డలందరూ " మా కోసం ప్రార్థించండి, మీ కోసం మేము ప్రార్థిస్తున్నాం " అంటారు. పరిశుద్ధులు కలుసుకున్నప్పుడు మా కోసం ప్రార్థన చెయ్యండి అనడం సహజంగా వింటాము. **ప్రార్థించకపోతే పాపము చేసినట్లే**నని సమూయేలు అంటున్నాడు (1సమూయేలు 12:23) **శోధనలో ప్రవేశించకుండునట్లు మెళకువగా ఉండి ప్రార్థించుడి** అని మెస్సీయ చెబుతున్నాడు (మత్తయి 26:41)

| | |
|---|---|
| ప్రార్థిస్తే మేలు కలుగుతుంది. | యిర్మీయా 14:11 |
| ప్రార్థన ఆయుష్షుని పెంచుతుంది. | యెషయా 38:1-6 |
| ప్రార్థన శత్రువుని తరుముతుంది. | యెషయా 37:21-28 |
| ప్రార్థన కనుమబ్బు కలుగజేస్తుంది. | 2 రాజులు 6:18-20 |
| ప్రార్థన కనుమబ్బును తీసివేస్తుంది. | 2 రాజులు 6:17 |
| ప్రార్థన మృతులను లేపింది. | 2 రాజులు 4:33-35 |
| ప్రార్థన అగ్నిని దింపింది, దహనబలిని నీళ్లను హరింపజేసింది. | 1 రాజులు 18:37,38 |
| ప్రార్థన ప్రాణాన్ని మరళా రానిచ్చింది. | 1 రాజులు 17:21,22 |
| ప్రార్థన బ్రతికిస్తుంది. | ఆది 20:7 |
| ప్రార్థన ప్రాణం కూడా తీస్తుంది. | 2 సమూ 15:31, 17:23 |
| ప్రార్థన శత్రువులను మొత్తింది. | 2 దిన 14:11 |
| ప్రార్థన స్వస్థతనిచ్చింది. | 2 దిన 30:20 |
| ప్రార్థన వలన అగ్ని దహనబలులను ఇతర బలులను దహించింది. | 2 దిన 7:1 |
| ప్రార్థన యావె దూతలను రప్పించింది. | 1 రాజులు 19:4 |
| ప్రార్థన అపాయం చూడకుండా చేసింది. | 2 దిన 34:27,28 |
| ప్రార్థన తిరిగి తన స్థానానికి తీసుకొచ్చింది. | 2 దిన 33:12,13 |
| ప్రార్థన స్థలాన్ని విశాల పరచింది. | 1 దిన 4:10 |
| ప్రార్థన పోగొట్టుకున్న వాటిని దక్కించింది. | 1 సమూ 30:7,8 |
| ప్రార్థన ద్వారా వ్యక్తుల బ్రతుకులు తెలుసుకున్నారు. | 1 సమూ 15:11-35 |
| ప్రార్థన ద్వారా ఆకలి, దాహం తీర్చబడింది. | న్యాయాధి 15:18,19 |
| ప్రార్థన వలన మరళా రప్పింపబడిన యావెజనుడు. | న్యాయాధి 13:8-25 |
| ప్రార్థన ద్వారా న్యాయాధిపతి లొంగుట. | లూకా 18:1-8 |
| ప్రార్థన ద్వారా వర్తమానములు అందించబడెను. | 1 సమూ 8:6-22 |
| ప్రార్థన ప్రాణం తీసింది. | 2 సమూ 15:31, 17:23 |
| ప్రార్థన ఆకాశమున ఉన్న పరిశుద్ధ నివాసమునకు చేరుతుంది. | 2 దిన 30:27 |

## ఎవరి ప్రార్థన వింటాడు?

| | |
|---|---|
| 1. ఆయన శాసనములను కట్టడలను అనుసరించి ప్రార్థన చేసేవారి ప్రార్థనలే వింటాడు | కీర్తనలు 99:5-7 |
| 2. దిక్కులేని దరిద్రుల ప్రార్థన వింటాడు. | కీర్తనలు 102:17 |
| 3. నీతిమంతుల ప్రార్థన వింటాడు. | సామెతలు 15:29 |
| 4. పశ్చాత్తాపంతో నిండిన ప్రార్థనలు వింటాడు. (సుంకరి) | లూకా 18:13,14 |
| 5. ఆయన భక్తుల ప్రార్థనలు తప్పక వింటాడు. | కీర్తనలు 66:19,20 |
| 6. ఆయన చిత్తం చొప్పున చేయువాని ప్రార్థన వింటాడు. | యోహాను 9:31 |

## ఎవరి ప్రార్థన వినడు?

| | |
|---|---|
| 1. హృదయంలో పాపము నింపుకొని పెదవులతో చేసేవారి ప్రార్థన వినడు. | కీర్తనలు 66:18 |
| 2. పాపులు, పరిసయ్యుల ప్రార్థన వినడు. | యెషయా 1:15 |
| 3. ధర్మశాస్త్రమును త్రోసివేయువాని ప్రార్థన వినడు. | సామెతలు 28:9 |
| 4. స్వనీతిపరుల ప్రార్థన వినడు. | లూకా 18:9-12 |
| 5. చేయకూడనివి చేస్తూ భక్తినటించే వాళ్ళ ప్రార్థన వినడు. | **యెషయా 58:2-5, కీర్తనలు 35:13, యెషయా 1:11-16, యోహాను 9:31** |
| 6. స్వార్థపరుల విజ్ఞాపన వినడు. | మత్తయి 20:20-23 |
| 7. భోగాల కొరకు అడిగేవారి ప్రార్థన వినడు. | యాకోబు 4:3 |
| 8. సమయం అయ్యిపోయిన తర్వాత పశ్చాత్తాపపడే వాని ప్రార్థన వినడు, వాని విజ్ఞాపన వినడు. | లూకా 16:23-31, 1 సమూ 13:13,14, 15:10-32, 28:6 |
| 9. దుర్మార్గం బాగా ముదిరిపోతే భక్తుల విజ్ఞాపన చేసినా భక్తుల ప్రార్థన, విజ్ఞాపన కూడా ఆయన వినడు. | 1 సమూ 2:25,26, యెహెజ్కేలు 14:14-20, యిర్మీయా 15:1-3 |

గనుక ప్రార్థన - విజ్ఞాపన ప్రార్థన అనే ఆయుధం ద్వారా మన అడ్డంకులన్నీ తొలగించుకుందాం. ఈ అంశం ద్వారా మీరంతా ఆత్మలో బలవంతులు కావాలని కోరుకుంటూ అట్టి ఆత్మ మెస్సీయ మీకు అనుగ్రహించునట్లుగా ప్రార్థిస్తూ...........................................................................................ముగిస్తున్నాను.

## ఎందుకు వేరైపోతారు?

*- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ*

| | | |
|---|---|---|
| 1. | స్వేచ్ఛానుసారులు గనుక | సామెతలు 18:1 |
| 2. | పిరికివారు గనుక | ద్వితీ 20:4 |
| 3. | ముందుకు సాగలేరు గనుక | యిర్మీయా 7:24 |
| 4. | కఠినమైనవి వినలేరు గనుక | యోహాను 6:60 |
| 5. | లెస్సైన జ్ఞానమునకు విరోధులు గనుక | సామెతలు 18:1 |
| 6. | పదవులు కావాలి గనుక | 3 యోహాను 9 |
| 7. | డబ్బుకి ప్రలోభపడువారు గనుక | మత్తయి 26:15 |
| 8. | వాక్యానుసారులతో కలిసి ఉండలేరు గనుక | హెబ్రీ 4:2 |
| 9. | స్వంత పనులలో ఉండాలి గనుక | లూకా 10:41 |
| 10. | శోధనలు తట్టుకోలేరు గనుక | నిర్గమ 16:2,3 |
| 11. | దొంగలతో ఒప్పందం కుదుర్చుకున్నారు గనుక | మత్తయి 26:15,16 |
| 12. | బోధకు తట్టుకోలేరు గనుక | యోహాను 6:60 |
| 13. | భయము, వణుకు గలవారు గనుక | న్యాయాధి 7:3 |
| 14. | వాక్యమునకు సరిపోరు గనుక | న్యాయాధి 7:5 |
| 15. | తప్పులను సమర్థించుకొనువారు గనుక | అ॥కార్య 15:38,39 |
| 16. | మొదటి ప్రేమను, విశ్వాసమును చెరుపుకున్నారు గనుక | ప్రకటన 2:4 |
| 17. | స్వార్థపరులై సాకులు చెప్పుకుంటారు గనుక | లూకా 14:18-20 |
| 18. | వాక్య సంబంధులు కారు గనుక | 1 యోహాను 2:19 |
| 19. | కంటికి యింపుగా ఉన్నవాటిని ఆశించువారు గనుక | ఆది 13:10,11 |
| 20. | ఒక సంస్థలో/మిషన్‌లో సెటిల్ అయ్యిపోయారు గనుక | న్యాయాధి 17:10, 18:18,19 |
| 21. | విస్తారమైన ధనము కలిగినవారు గనుక | ఆది 13:6 |
| 22. | శరీర సంబంధులు గనుక | గలతీ 4:29 |
| 23. | ఇహలోక స్నేహితులు గనుక | 2తిమోతి 4:10 |
| 24. | శ్రమలు, హింసలు తట్టుకోలేరు గనుక | మత్తయి 13:21 |
| 25. | ఐహిక విచారము, ధనమోహం కలిగినవారు గనుక | మత్తయి 13:22 |
| 26. | అసూయపరులు గనుక | మత్తయి 27:18 |
| 27. | తీవ్రమైన వివాదములు కలిగియున్నారు గనుక | అ॥కార్య 15:39 |

**గమనిక:- SMS ద్వారా మీ ప్రార్థనా విజ్ఞాపనలను 98493 85038 నెంబరుకు SMS ద్వారా తెలియపరచండి. 500 మంది ప్రార్థనా విజ్ఞాపనా వీరులు మన సమాజము తరపున మీ కొరకు ప్రార్థించుదురు.**

# క్రియలు లేని విశ్వాసము మృతము

- బ్రదర్ పి. రాజు

ప్రపంచములో ఉన్న క్రైస్తవ సోదరులలో ఒక అభిప్రాయం చాలా బలంగా వారి హృదయాలలో నాటుకొనిపోయింది. అదేమిటంటే కేవలం రక్షకుడైన యషువ మెస్సీయ నందు విశ్వాసముంచితే చాలు మనం రక్షించబడినట్లే, నిత్యజీవానికి వారసులు అయినట్లే అనునదియే. అయితే ఆ విశ్వాసం క్రియలతో కూడినదై ఉండాలని యాకోబు భక్తుడు సెలవిచ్చుచున్నాడు. క్రియలు లేకపోతే విశ్వాసం ఒంటిగా ఉండి మృతమైనదగును (యాకోబు 2:17) అని హెచ్చరిస్తున్నాడు. చాలామందికి రక్షింపబడడానికి, నిత్యజీవం పొందడానికి తేడా తెలియడం లేదు. ఉదాహరణకు ఒక విద్యార్థి తాను ఇంజనీర్ కావాలనుకున్నాడు. అతను మొదటిగా చేయవలసిన పని ఇంటర్మీడియట్ **MPC** గ్రూపులో సీటు సంపాదించాలి. ఇంటర్ ఉత్తీర్ణుడవ్వాలి. ఎమ్‌సెట్ పరీక్షలో మంచి ర్యాంక్ సంపాదించాలి. ఎంతో కష్టపడితేనే మంచి ర్యాంక్ రాదు. ఆ తర్వాత **B.E/B.Tech** లో జాయిన్ అవ్వాలి. ఆ కోర్సు పూర్తి చేయాలి. ఆ తర్వాత మళ్ళీ ఉద్యోగం కోసం పరీక్షలు రాయాలి. ఇంటర్వ్యూలలో సెలక్ట్ అవ్వాలి. అప్పుడు మాత్రమే అతను ఇంజనీర్ అవుతాడు. అంతేగాని కేవలం **Inter MPC**గ్రూపులో చేరినంతమాత్రాన ఇంజనీర్ అయిపోడు. అదేవిధంగా కేవలం విశ్వాసం ఉన్నంతమాత్రాన పరలోక రాజ్యం వెళ్ళలేరు. అలా అనుకుంటే అంతకన్నా అమాయకులు మరొకరుండరు. అసలు విశ్వాసం అంటే ఏమిటి? విశ్వాసము అనునది నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునైయున్నది. ఈ సృష్టి అంతా ఎలోహీం యొక్క మాట వలననే కలిగింది అని విశ్వసించాలి. అదేవిధంగా ఎలోహీం అయిన యావె సమస్త ప్రజలను వారి పాపములను విడిపించడానికి యషువగా ఈ లోకానికి వచ్చాడని ఆయన కార్చిన రక్తము ద్వారా మనకు పాపవిమోచన కలిగినది అని విశ్వసించాలి. ఈ విధంగా విశ్వసించినట్లయితే మనం రక్షింపబడినట్లే. అయితే ఈ రక్షణను మనం జీవితాంతం కొనసాగించాలి. పాపక్షమాపణ నిమిత్తం ప్రతీఒక్కరు యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొందాలి. ఈ విశ్వాసం అనునది కృపావరాలలో ఒకటి (1కొరింథీ 12:9). మనం అందరం ఎలోహీం అయిన యావె కృపవలననే రక్షింపబడియున్నామని అపోస్తలుడైన సౌలు ఎఫెసీయులకు రాసిన పత్రికలో స్పష్టం చేస్తున్నాడు. (ఎఫెసీ 2:5,8) కృపచేత రక్షించబడిన మనం ఇకమీదట పాపము లేకుండా జీవించాలి. అంతేగాని ఎలోహీం కృపామయుడు, ప్రేమామయుడు మనం ఎన్నితప్పులు చేసినా క్షమిస్తాడు అనుకొంటే చాలా పొరపాటు. ఆదాము మొదలుకొని నేటివరకు ఆయన ఆజ్ఞాపించిన దానిని చేయని ఎందరో మనుష్యులు ఆయన కోపానికి గురై మరణాన్ని కొనితెచ్చుకున్నారు/తెచ్చుకుంటున్నారు. మనకు నిజమైన సృష్టికర్త తెలియనప్పుడు అన్యులుగా జీవించాము. ఎవరినిపడితే వారిని పూజించాము. ఇష్టానుసారంగా జీవిస్తూ అనేక పాపములు చేశాము. అయితే లోకరక్షకుడైన యషువ మెస్సీయ సమస్త ప్రజలను వారి పాపములను విమోచించడానికి ఈ లోకానికి వచ్చి మ్రానుమీద రక్తం చిందించి ఆ రక్తం ద్వారా మనందరి పాపములను ఒక్కసారే కడిగివేశాడు. ఇదే కృప అంటే. ఎవరైతే యషువ మెస్సీయను తమ సొంత రక్షకునిగా అంగీకరిస్తారో వారందరి పాపములు పోయినట్లే. ఇక మనం పాపం చేయకుండా జీవించాలి. అలా జీవించాలంటే ముందు ఏది పాపమో తెలుసుకోవాలి. **ఆజ్ఞాతిక్రమమే పాపం. పాపం వల్ల వచ్చు జీతం మరణం** అని లేఖనములు సెలవిస్తున్నాయి. అయితే క్రైస్తవ జనాంగం ఆయన యందు విశ్వాసముంచుచున్నామని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను కట్టడలను మాత్రం పాటించడం లేదు. పైగా ఆజ్ఞలు, కట్టడలు ఇశ్రాయేలీయులకేగాని అన్యులకు కాదు. అని చెప్పుకుంటున్నారు. ఎలోహీం సృష్టించిన భూమి, ఆకాశం అందరికీ కావాలి. గాలి, నీరు అందరికీ కావాలి, ఆయన చేసిన సూర్యుడు, చంద్రుడు అందరికీ కావాలి. దినములు, మాసములు, సంవత్సరములు, ఋతువులు ఇలా అన్నీ అందరికీ కావాలి. కాని ఆజ్ఞలు, కట్టడలు మాత్రము కొందరికేనటా. **మోసపోకండి! ఎలోహీం వెక్కిరించబడడు. మనుష్యుడు ఏది విత్తునో దానినే కోయును.** అని లేఖనము చెబుతున్నది. ఆయన ఆజ్ఞలను త్రోసివేసినవారందరు పాపమును విత్తుచున్నారు అది మొలకెత్తి పెరిగి పెద్దదై మరణమనే పంటను ఇస్తుంది. వీరు ఇక మరణాన్నే కోసుకోవాలి. ఆయన చేత సృష్టింపబడిన ప్రతీ వ్యక్తి ఆయన మాటను వినవలసినదే. ఈ లోకంలో మనుష్యులందరూ చేయవలసిన లేదా చేయకూడని వాటిని ఈ లోకానికి బయలు పరచడానికి ఆయన ఇశ్రాయేలీయులను ఒక సాధనంగా వాడుకున్నాడు తప్ప వాటిని కేవలం ఇశ్రాయేలీయుల కోసమే ఇవ్వలేదు. ప్రతీఒక్కరు ఈ సత్యాన్ని తెలుసుకోవాలి. మనిషికి బ్రతికినంతకాలం గాలి, నీరు, ఆహారం ఎంత అత్యవసరమో, మనకున్న విశ్వాసాన్ని బ్రతికినంతకాలం కాపాడుకోవాలంటే క్రియలు కూడా అంతే ముఖ్యము. మనం గాని ఎలోహీం యొక్క ఆజ్ఞలను పాటించనట్లయితే మనకున్న విశ్వాసం క్రమక్రమముగా బలహీనమై చివరకు అదృశ్యమవుతుంది. కాబట్టి విశ్వాసముంటే చాలు అనుకోకూడదు. దయ్యాలు కూడా నమ్మి వణకుచున్నవి. వ్యర్థుడా, క్రియలు లేని విశ్వాసము నిష్ఫలమైనదని తెలుసుకొనగోరుచున్నావా? అని యాకోబు తెలియజేస్తున్నాడు. కాబట్టి సహోదరులారా! పరమతండ్రి పట్ల మనకున్న విశ్వాసాన్ని ఆయనయొక్క ఆజ్ఞలు, కట్టడలు పాటించడం ద్వారానే వెల్లడిచేయగలం. ఇది యొకటే పద్ధతి. ఈ విషయంలో అపోస్తలుడైన యాకోబు ఇద్దరు వ్యక్తులను మనకు మాదిరిగా చూపిస్తున్నాడు. వారు అబ్రహాము, రాహాబులు. ముందుగా అబ్రహాము విషయం చూచినట్లయితే **"అబ్రహాము ఎలోహీంను నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను."** అని లేఖనము చెబుతున్నది. నిరీక్షణకు ఎటువంటి ఆధారము లేనప్పుడు అబ్రహాము ఎలోహీం చేసిన వాగ్దానం కొరకు చాలా ఓపికతో ఎదురు చూశాడు. చివరకు నూరేండ్ల వయస్సులో ఇస్సాకును పొందాడు. అంతా హాయిగా గడిచిపోతున్న సమయంలో ఎలోహీం అబ్రహాముతో ఇస్సాకును తనకు బలిగా అర్పించమన్నాడు. ఇది అబ్రహాము యొక్క విశ్వాసానికి గొప్ప పరీక్ష. అయితే అబ్రహాము ఇస్సాకును బలిగా అర్పించుటకు నిశ్చయించుకొని అతనిని బలి ఇచ్చుటకు తన కత్తిని పైకెత్తి ఇస్సాకును నరకబోయేటంతలో యావె అడ్డుపడి ఆపుచేశాడు. అబ్రహాముకున్న విశ్వాసాన్ని చూచి ఎలోహీం సంతోషపడి అబ్రహాముతో నిత్యనిబంధన చేశాడు. ఈ విధంగా క్రియలతో కూడిన విశ్వాసంతో అబ్రహాము నీతిమంతునిగా తీర్చబడ్డాడు. విశ్వాసులకే తండ్రి అయ్యాడు. అలా కాకుండా ఇస్సాకును బలిగా అర్పించను అని ఎలోహీంతో అనిఉంటే అప్పుడు అబ్రహాము నీతిమంతుడయ్యేవాడా? ఒకసారి ఆలోచించండి. అబ్రహాము తనకున్న విశ్వాసాన్ని ఇస్సాకును బలిగా అర్పించే విషయంలోనే కాకుండా పరమతండ్రి ఇచ్చిన ప్రతీ ఆజ్ఞను, కట్టడను, నియమమును గైకొనుటద్వారా వెల్లడి చేశాడు. (ఆది 26:5) అయితే అబ్రహామునకు విశ్వాసం ద్వారా కుమారులం అని చెప్పుకునే క్రైస్తవులు అబ్రహాములాగా ఎలోహీం యొక్క ఆజ్ఞలు కట్టడలు మాత్రం పాటించడం లేదు. అదే విధంగా వేశ్యయైన రాహాబు యెరికోను వేగుచూడడానికి వచ్చిన యిద్దరు మనుష్యులతో ఎలోహీంయైన యావె గూర్చి ఏమని సాక్ష్యమిచ్చిందో చూడండి. **మీరు ఐగుప్తు దేశములోనుండి................మీ ఎలోహీం అయిన యావె పైన ఆకాశమందును క్రింద భూమియందును ఎలోహీం. మీ యెదుట ఎట్టి మనుష్యులకైనను ధైర్యమేమాత్రము ఉండదు.** (యెహోషువ 2:10,11) ఎంతగొప్ప విశ్వాసమో చూశారా! ఆయన తన ప్రజల మధ్య చేసిన ఆశ్చర్యకార్యాలు, అద్భుతాలు చూచియుకూడ కొంతమంది ఎలోహీంపై తిరగబడ్డారు. వారి అవిశ్వాసం వల్ల ఐగుప్తునుండి బయలుదేరిన వారిలో అనేకులు కనానుకు చేరకుండానే నశించిపోయారు. కాని ఆయన చేసిన మహాత్కార్యాలను కనులారా చూడకపోయినా ఆనోటా ఆనోటా విని రాహాబు ఎలోహీం నందు విశ్వాసముంచింది. ఆయన తన ప్రజల యెదుటనుండి వారి శత్రువులను నిలువలేకుండా చేస్తాడని, కాబట్టి ఆయన తన ప్రజలతో సమాధానపడితే తన ప్రాణాలు, తన యింటివారి ప్రాణాలు దక్కించుకోవచ్చు అని తలచింది. ఆ విశ్వాసంతోనే ఆమె తన ప్రాణాలకు తెగించి వేగు చూడడానికి వచ్చిన ఆ యిద్దరు మనుష్యులను దాచి పెట్టింది. ఆమె చేసిన ఈ సాహసకార్యం మూలంగా యెరికో మొత్తం కాల్చివేయబడినా రాహాబుతో సహా ఆమె యింటివారందరు ప్రాణాలతో బయటపడ్డారు. ఒకవేళ రాహాబు ఆ యిద్దరు వేగులను దాచి ఉంచకపోతే ఆమె ప్రాణాలు, ఆమెయింటివారి ప్రాణాలు దక్కించుకొనేదా? కాబట్టి విశ్వాసముంటే సరిపోదు. క్రియలు చాలా ముఖ్యం. చాలామంది క్రైస్తవ సహోదరులలో ఉన్న సామాన్యలక్షణమేమిటంటే పరిశుద్ధ గ్రంధాన్ని శ్రద్ధగా చదవరు. వాక్యము ఎలోహీమై యున్నాడు. లేఖనములయందు నిత్యజీవమున్నది అని లేఖనములు సెలవిస్తున్నాయి. విశ్వాసులు పరిశుద్ధ గ్రంథములోని లేఖనాలకంటే వారి బోధకులమాటలకే ఎక్కువ విలువిస్తున్నారు. బోధకుల పరిస్థితి చూచినట్లయితే వీరు లేఖనాలను సరిగా ఎరుగక వాటిని అపార్థము చేసుకొనుచూ తప్పుడు బోధలు చేస్తూ వారి విశ్వాసులను నాశనమునకు పోవు మార్గములో నడిపిస్తున్నారు. వీళ్ళ హంగూ, ఆర్భాటాలు చూసి వీరే నిజమైన పరమతండ్రి సేవకులని విశ్వాసులు భ్రమపడుతున్నారు. ఎవరైనా వాక్యములో ఉన్నది ఉన్నట్లు బోధిస్తుంటే వారిపై అబద్ధబోధకులు అని ముద్రవేసి వారిని త్రోసివేస్తున్నారు. అయితే అబద్ధబోధకులు ఎవరో వాక్యంలో చూద్దాం. **మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల దీనివలననే ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యములేదు** (1యోహాను 2:3,4). ఈ లేఖనం ప్రకారం ఆజ్ఞలను పాటించని ప్రతీవిశ్వాసీ అబద్ధికుడే. అతనిలో సత్యములేదు. సత్యము లేదంటే యషువ మెస్సీయ్యే వానిలో లేడు. ఎందుకంటె నేనే మార్గము, సత్యము, జీవమునై యున్నానని యషువ మెస్సీయ సెలవిచ్చాడు. మరి ఈనాటి బోధకులలో ఎంతమంది ఆయన ఆజ్ఞలు పాటిస్తున్నారు? ఆయన ఆజ్ఞలు పాటించని బోధకులు కానివ్వండి విశ్వాసులు కానివ్వండి అందరూ అబద్ధికులే! నేటి క్రైస్తవ ప్రపంచంలో చాలా చిత్రమైన పోకడలు కన్పిస్తున్నాయి. పరిశుద్ధ గ్రంథంలో ఎక్కడాలేని క్రిస్మస్, గుడ్‌ఫ్రైడే, లెంట్ డేస్, న్యూ ఇయర్‌లకు ఏవో అర్థాలు కల్పించుకొని లేనిపోని గొప్పలు వీటికి ఆపాదించి ఎంతో ఘనంగా ఆచరిస్తున్నారు. ఆదికాండం నుండి ప్రకటన వరకు ఎన్నో మారులు ఆజ్ఞలు, కట్టడలను గూర్చి ప్రస్తావన ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. పైగా కొంతమంది అంటారు కదా యషువ మెస్సీయ మ్రానుపై మరణించినప్పుడు ఆ మ్రానుకు ఆజ్ఞలు కట్టడలను మేకుతో బిగించి కొట్టివేశాడు కాబట్టి వాటిని మనం పాటించనక్కరలేదు అంటారు. అలాగని ఎక్కడ రాయబడింది? ఆయన బ్రదికియున్నప్పుడు నిత్యజీవానికి పోవాలంటే ఆజ్ఞలు పాటించమని చెప్పాడు (మత్తయి 19:16) కాని పైవిధంగా ఎక్కడా చెప్పలేదు. ఆయన మ్రానుపై కొట్టివేసింది యూదులకు మనకు మధ్య ఉన్న ద్వేషమనే అడ్డుగోడ కాని ఆజ్ఞలు కట్టడలు కాదు. నేను మెస్సీయను పోలి నడుచుకొనుచున్న ప్రకారం మీరును నన్ను పోలి నడుచుకొనండి అని అపోస్తలుడైన సౌలు సెలవిచ్చాడు. మెస్సీయ నాలో పాపమున్నదని మీలో ఎవరైనా నిరూపింపగలరా అని ఛాలెంజ్ చేశాడు. అదేవిధంగా అపోస్తలుడైన సౌలు మెస్సీయను పోలి నడుచుకొని ఏ పాపం చేయకుండ జాగ్రత్త పడ్డాడు (అ॥కార్య 25:8). మరి ఆయనను పోలి నడుచుకోవలసిన మనం మాత్రము అందుకు వ్యతిరేకముగా నడుచుకొనుచున్నాము. ఎలోహీం లోకమును ఎంతో ప్రేమించెను అని లేఖనం చెబుతున్నది. యషువ మెస్సీయ ఏ విధంగా లోకమును ప్రేమించాడో అపోస్తలుడైన సౌలు రోమీయులకు రాసిన పత్రికలో వివరిస్తున్నాడు. **అయితే ఎలోహీం మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే మెస్సీయ మన కొరకు చనిపోయెను.** (రోమా 5:8) మరి మనము ఎలోహీంను ఏ విధంగా ప్రేమించాలో యోహాను తెలియజేస్తున్నాడు. **మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే ఎలోహీంను ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావు.** (1యోహాను 5:2,3) ప్రియ సహోదరీ/సహోదరుడా మనమాయన ఆజ్ఞలను పాటించుటద్వారానే ఆయనను ప్రేమించగలం. అంతే గాని నాకు అంతవిశ్వాసం ఉంది ఇంత విశ్వాసం ఉంది అని కబుర్లు చెప్పినంతమాత్రాన్న ఆయనను ప్రేమించినట్లు కాదు. **చిన్నపిల్లలారా! మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము.** (1యోహాను 3:18). క్రైస్తవ విశ్వాసులందరూ విశ్వసించే విషయం ఒకటుంది. యషువ మెస్సీయ పెండ్లికుమారునిగా రాబోవుతున్నాడు. కనుక మనం ఆయనకు వధువుగా సిద్ధపడాలి అని అనుకుంటున్నారు. అయితే ఆ వధువు ఎటువంటి వస్త్రాలు ధరించుకొంటున్నదో చూచినట్లయితే అవి పరిశుద్ధుల నీతిక్రియలు (ప్రకటన 19:8) ఆయన వధువుగా ఉండగోరేవారు నీతి క్రియలనే వస్త్రాలు ధరించాలి. అసలు నీతి అంటే ఏమిటి? **మన ఎలోహీం అయిన యావె మనకాజ్ఞాపించినట్లు ఆయన సన్నిధిని ఈ సమస్తమైన ఆజ్ఞలను అనుసరించి మనము నడుచుకొనునప్పుడు మనకు నీతి కలుగును.** (ద్వితీ 6:25). **చిన్నపిల్లలారా, యెవనిని మిమ్మును మోసపరచనీయకండి. ఆయన నీతిమంతుడైయున్నట్టు నీతిని జరిగించు ప్రతివాడు నీతిమంతుడు.** (1యోహాను 3:7). భక్తుడైన యోబు **నేను నీతిని వస్త్రముగా ధరించుకొని యుంటిని గనుక అది నన్ను ధరించెను. నా న్యాయప్రవర్తన నాకు వస్త్రమును , పాగాయు ఆయెను** (యోబు 29:14) అని సెలవిచ్చుచున్నాడు. యోబులాగా ప్రతివిశ్వాసీ నీతి వస్త్రాలు ధరించాలి. పరలోకరాజ్యంలో జరుగబోవు ఆ పెండ్లి విందులో పాల్గొనాలంటే నీతివస్త్రములు తప్పనిసరిగా ధరించాలి. అవి గనుక లేకపోతే ఆ విందులో పాల్గొనే యోగ్యత ఉండదు. పెండ్లి వస్త్రములు లేనివారిని చీకట్లోకి (నరకంలోకి) త్రోసివేస్తారు. అక్కడ ఏడ్పును, పండ్లు కొఱుకుటయును ఉండును (మత్తయి 22:12,13,14).

ప్రియమైన క్రైస్తవ విశ్వాసులారా! మీకు విశ్వాసం ఉంటే చాలదు. క్రియలు కూడా ఉండాలి. మీకు నిజంగా ఎలోహీం పట్ల విశ్వాసముంటే ఆయన ఆజ్ఞలను గైకొనండి. సహోదరులారా లోకరీతిగా మనం చూచినట్లయితే ఒక ఉద్యోగి ఆఫీసుకు వెళ్లి అక్కడ పనిచేయకుండా ఖాళీగా ఉంటున్నాడు అనుకోండి, అప్పుడా ఉద్యోగికి ప్రభుత్వం జీతం ఇస్తుందా? సస్పెండ్ చేసి ఇంట్లో కూర్చోబెడుతుంది. అదేవిధంగా ఒకడు పొలానికి వెళ్ళి సాయంత్రం దాకా ఏ పని చేయకుండా ఖాళీగా కూర్చొని సాయంత్రం రైతుదగ్గరికి వెళ్ళి కూలీ డబ్బులు ఇమ్మంటే రైతు కూలీ చెల్లిస్తాడా? మెడబట్టి బయటకు గెంటేస్తాడా? మీరే చెప్పండి. అదేవిధంగా మనం "తండ్రీ నీయందు విశ్వాసముంచుతున్నాము కాని నీవిచ్చిన ఆజ్ఞలను కట్టడలను మాత్రం మేము పాటించము. మాకు నిత్యజీవము ప్రాసాదించు" అని పరమతండ్రితో అన్నారనుకోండి. అప్పుడు ఆయన నిత్యజీవాన్ని ఇస్తాడా? ఆరని నరకాగ్నిలోనికి విసిరివేయమని ఆయన తనదూతలకు ఆజ్ఞాపిస్తాడు అని లేఖనము చెబుతున్నది. యావెను ప్రేమించి ఆయన ఆజ్ఞలను గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించువాడై యున్నాడు (నిర్గమ 20:6) ఎంత గొప్ప వాగ్ధానం!! ఆయన ఆజ్ఞలను పాటిస్తే వచ్చే దీవెనలు, పాటించకపోతే వచ్చే శాపాలు ద్వితీయోపదేశకాండము 28వ అధ్యాయములో చాలా స్పష్టంగా వివరించబడ్డాయి. దయచేసి చదవండి, గ్రహించండి. మీరు జీవమును కోరుకొనునట్లు ఆయన ఆజ్ఞలను పాటించండి. మొదటి ఆదామువలె ఆజ్ఞను అతిక్రమించి పాపము చేసి మరణాన్ని తెచ్చుకోకండి, కడపటి ఆదాము (యషువ మెస్సీయ) వలె నీతి కలిగి జీవించి నిత్యజీవానికి వారసులుకండి. పరమతండ్రి మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును గాక! ఆయన ఆజ్ఞలను కట్టడలను అనుసరించు మనస్సును మీకు దయచేయును గాక!

**ఇదంతయు వినిన తర్వాత తేలిన ఫలితార్థమిదే; ఎలోహీంనందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి.**



పస్కాకు ముందు రోజు 20 మంది వరకు యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొందారు.

## ఎడిటర్ నోట్:

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ. 50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తిస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

**Isaac E. Kusuma**
**Online A/C No. 10664134898**
**Bank Code 0885**
**SBI Narsapur W.G.Dt.,**

**Isaac E. Kusuma**
**Online A/C No. ABG 1028**
**Bank Code 0361**
**Andhra Bank**
**Malikipuram, E.G.Dt.,**

# పరిశుద్ధాత్మ పొందిన వారి లక్షణములు

- బ్రదర్ సి. హెచ్ చంద్రశేఖర్

పరిశుద్ధాత్మ ఎలోహీం యొక్క శక్తి. ఎలోహీం బిడ్డలకు యివ్వబడిన ఆదరణకర్త. ఆదరణకర్త, ఆయన అనగా సత్యస్వరూపియైన ఆత్మ. యోహాను 14:16,17,26, 16:7,8,13,14. ఆ ఆత్మను పొందుకున్నవారు ఆ ఆత్మ అనుగ్రహించిన వరములను బట్టి, వారిని ఆ ఆత్మ ఫలములతో (గలతీ 5:22) చాలా తేలికగా పసిగట్టవచ్చును. పరిశుద్ధాత్మ 9 వరములను అనుగ్రహించునని 1కొరింధి 12:4–11 తెలియపర్చుచున్నది. నిజంగా పరిశుద్ధాత్మ పొందినవారిలో ఈ 9 వరములలో ఏవో కొన్ని వరములు తప్పనిసరిగా కనిపించును. బైబిల్లో పరిశుద్ధాత్మను కలిగి ఉన్నవారు ఏమి చేసారో, ఎలా నడిచారో వాక్యంలో చూద్దాం.

**1. బాప్తీస్మమిచ్చు యోహాను :** (లూకా 1:16,17) ద్రాక్షారసమునైనను, మద్యమునైనను త్రాగక (1తిమోతి 5:23 పట్టుకొని త్రాగుబోతు కాలేదు.) తన తల్లి గర్భమున పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై ఇశ్రాయేలీయులలో అనేకులకు ఎలోహీం వైపు త్రిప్పెను. తండ్రుల హృదయములను పిల్లల తట్టునకును అవిధేయులను నీతిమంతుల జ్ఞానముననుసరించుటకును త్రిప్పెను. ఎలోహీం కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకు ఏలియా యొక్క ఆత్మయు, శక్తియు గలవాడై ఆయనకు ముందుగా వెళ్లెను. అతని వలన అనేకులకు సంతోషమును, మహానందమును కలిగెను. అతని పుట్టుక వలన అనేకులకు సంతోషము కలిగెను. అతడొక మండుచున్న దీపము వలె ఉండెను. (యోహాను 5:35) హేరోదు యొక్క సకల దుష్కార్యములను గద్దించెను. (లూకా 3:19) ఉగ్రతను గూర్చి మెస్సీయ రాకడను గూర్చి ధర్మకార్యములను గూర్చి, ఔదార్యమునుగూర్చి లంచం తీసుకోవద్దని, ఎవనిని బాధపెట్టవద్దని, అపనిందలు వేయవద్దని, ఉన్నదానితోనే తృప్తిపడమని బోధించెను. తగ్గింపు జీవితం జీవిస్తూ మెస్సీయను హెచ్చించాడు చాలా సంగతులు చెప్పి, ప్రజలను హెచ్చరించుచూ, సువార్త ప్రకటించెను.

**2. జెకర్యా** (లూకా 1:67–80) ప్రవచించాడు. ప్రవచనావరం గలిగిన వాడై యోహానును గూర్చి పరిశుద్ధాత్మపూర్ణుడై ప్రవచించెను. యోహాను చేయబోవు క్రియలను గూర్చి, ఈ లోకమునకు ఆయన వచ్చిన ఆవశ్యకతను గూర్చి తెలియపర్చెను.

**3. సుమయోను** (లూకా 2:25–32) నీతిమంతుడు భక్తిపరుడునై యుండి ఇశ్రాయేలు యొక్క ఆదరణ కొరకు కనిపెట్టేవాడు. పరిశుద్ధాత్మ అతని మీద ఉండెను. మెస్సీయను చూడకమునుపే మరణము నొందదని ప్రవచించెను. మెస్సీయను చూచి కొన్ని విషయాలు మాట్లాడాడు. మెస్సీయ అనేకమందికి వివాదాస్పదమైన గురుతుగా ఉంటాడని చెప్పాడు. మరియమ్మను చూసి నీ హృదయంలోనికి ఒక ఖడ్గం దూసుకునిపోవునని చెప్పాడు. అంటే ప్రవచించాడు. ప్రవచన వరం కలిగిన భక్తుడు.

**4. అన్నా** (లూకా 2:36–38) 84 సం॥రాల విధవరాల జీవితం జీవిస్తూ, యావెఆలయం విడువక, ఉపవాస ప్రార్థనలతో రేయింబవళ్లు సేవ (స్త్రీ బోధకురాలు అనుకోకండి) చేయుచూ, ఆమె కూడా లోపలికి వచ్చి ఎలోహీంను కొనియాడి యరూషలేములో విమోచనకొరకు కనిపెట్టుచున్న వారందరితో మెస్సీయను గూర్చి మాట్లాడినది.

**5. శిష్యులు** (యోహాను 20:22,23) మెస్సీయ ఊది పరిశుద్ధాత్మను ఇచ్చెను. పాపాలు క్షమించే, క్షమించని వరము కూడా యిచ్చెను.

**6. 120 మంది విశ్వాసులు అపోస్తలులతో సహా** (అ॥కార్య 2:1–4) పెంతెకోస్తు పండుగ దినమున అందరూ ఒక చోటకూడిరి. వేగముగా వీచు బలమైన గాలి వంటి యొక ధ్వని (త్రిత్వములో మూడవ వ్యక్తి కాదండి) అకస్మాత్తుగా వారు కూర్చున్న ఇల్లంతా నిండెను. అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరూ పరిశుద్ధాత్మతో నిండినారు. ఆ ఆత్మ వాక్‌శక్తి అనుగ్రహించగా అన్యభాషలు మాట్లాడిరి. ఆ అన్యభాషలు అర్థం అయ్యాయి (నేటి పెంతెకోస్తు వారివి అర్థం అవ్వడంలేదు) అన్యులకు అర్థమైన అన్యభాషలతో ఎలోహీం యొక్క గొప్ప కార్యములను వివరించారు.

**7. పరిశుద్ధాత్మతో నిండుకొనిన పేతురు** (అ॥కార్య 4:8) స్వస్థత విషయంలో విమర్శ వచ్చినప్పుడు ధైర్యంగా ప్రజల అధికారులకును, పెద్దలకును, పేతురు సమాధానం చెప్పాడు. మెస్సీయ నామమును గూర్చి రక్షణను గూర్చియు ప్రజలందరికీ ధైర్యంగా బోధించాడు. సూచక క్రియలు చేసాడు. బెదిరింపులకు ఖాతారు చేయక ఖండితమైన జవాబు చెప్పాడు.

**8. పరిశుద్ధాత్మతో ప్రేరేపింపబడిన స్తెఫను** (అ॥కార్య 6:5,8,10) విశ్వాసముతోను, పరిశుద్ధాత్మతోను, నిండుకొనిన వాడైన స్తెఫను కృపతోను, బలముతోను ప్రజలమధ్యలో మహాత్కార్యములు, గొప్ప సూచకక్రియలు చేయుచుండెను. ఇతని సువార్తను ఓర్వలేని పెద్ద పెద్ద బోధకులు శాస్త్రులను రేపి అబద్ధ సాక్ష్యాలు, నిందలు మోపారు. నిందలు అబద్ధాలు అతనిపై చెప్పుతుండగా అతని ముఖము యావెదూతముఖమువలె ప్రకాశించెను. (భక్తిహీనుల ముఖమువలె మాడిపోలేదు. వాడిపోలేదు సామెతలు 21:29) తర్కించాడు, వాదించాడు, కాని తర్కంలోను వాదంలోను వాళ్లు నెగ్గలేకపోయారు. ఎదిరించలేకపోయారు. పరిశుద్ధాత్మపూర్ణులు తర్కవాదులను సహితం నోరుముయ్యించగలరని అర్థం అవుతుంది.

**9. అన్యజనులు** (అ॥కార్య 10:44–46) పేతురు విశ్వాసమును గూర్చి పాపక్షమాపణను గూర్చి బోధ చేయుచుండగా అన్యులు పరిశుద్ధాత్మ పొందారు. భాషలు మాట్లాడారు. భాషలతో మాట్లాడుచూ ఎలోహీంను ఘనపరిచారు. భాషలు భావం ద్వారా ఎలోహీం ఘనపర్చబడుట ఋజువు అవ్వుతుంది.

**10 అననీయ ద్వారా సౌలు పరిశుద్ధాత్మ పొందుట** (అ॥కార్య 9:17,18) సౌలు ప్రకాశవంతమైన వెలుగును చూచి దృష్టిని పోగొట్టుకున్నాక, దృష్టిని పరిశుద్ధాత్మను పొందుటకు అననీయ చేతులు అతని మీద వేయడాన్కి; అతని చేతులు సౌలు మీద పడగానే దృష్టి, పరిశుద్ధాత్మ వచ్చుట.

**11. పరిశుద్ధాత్మతో నిండుకొనిన బర్నబా :** (అ॥కార్య 11:23,24) సువార్త సేవలో సౌలుతో పరిశుద్ధాత్మతో పంపబడిన సత్పురుషుడైన బర్నబా స్తిరహృదయంతో ఎలోహీంను హత్తుకొని ఉండమని బోధించుచూ హెచ్చరించినవాడు. అతని ప్రవర్తనను చూసిన జనులు నమ్మి ఎలోహీం పక్షమున చేరిరి.

**12. పరిశుద్ధాత్మతో ప్రవచించిన అగబు** (అ॥కార్య 11:27–30; 21;10–12 భూలోకమందంతట గొప్ప కరవు రబోతుందని ప్రవచించాడు. సౌలును చూచి అతనికి జరుగబోయే విషయాలు వివరించాడు. ప్రవచన పరిచర్య, భవిష్యత్తును తెలుపుట ఇతనిలో ఉన్న ఆత్మయొక్క విశేషం.

**13. ఫిలిప్పు కుమార్తెలు** (అ॥కార్య 21:9,10) సువార్తికుడైన ఫిలిప్పు కుమార్తెలు నలుగురు ప్రవచన వరం కలిగిన బిడ్డలు. ప్రవచన వరం పరిశుద్ధాత్మ పంచియిచ్చిన తొమ్మిది వరములలో ఒక వరం. అర్థంచెప్పలేని లేక అర్థం తెలియని భాషలతో మాట్లాడే వారికన్నా ప్రవచించే వారే శ్రేష్ఠులు (1కొరింధి 14:5 +22) ప్రవచనం వలన పాపి విమర్శించబడి హృదయరహస్యములు తెలియపర్చబడిన వాడవుతాడు. ప్రవచనం చెప్పే వానిలో ఎలోహీం ఉన్నాడని తెలుస్తుంది. 1కొరింధి 14:24,25

**14. పరిశుద్ధాత్మతో నిండుకొనిన సౌలు** (అ॥కార్య 13:9–12) విశ్వాసము నుండి తొలగించుచున్న ఎలుమను సౌలు గద్దించి గుడ్డివానిగా చేసెను. శిక్షను రప్పించెను.

**15. పరిశుద్ధాత్మకు విరోధమైన పాపములు :**

1. పరిశుద్ధాత్మ దు:ఖపడును. ఎఫెసీ 4:10 / యెషయా 63:10
2. పరిశుద్ధాత్మ ఆరిపోవును 1థెస్స 5:19
3. పరిశుద్ధాత్మ దూషణకు ఈ యుగంలోగాని రాబోవు యుగంలో గాని క్షమాపణ లేదు. ఉదా:– మెస్సీయ ఎలోహీం ఆత్మతో స్వస్థతలు చేస్తుండగా పరిసయ్యులు, శాస్త్రులు దయ్యపు శక్తితో స్వస్థతలు చేస్తున్నాడని దూషించారు. అట్టి పాపమునకు క్షమాపణ లేనే లేదు. మత్తయి 12:31,32, మార్కు 3:22–30.
4. ముష్కరులు పరిశుద్ధాత్మను ఎదిరిస్తారు అ॥కార్య 7:51
5. ఆత్మను వ్యతిరేకించువారు హెబ్రీ 10:29
6. పరిశుద్ధాత్మను మోసపుచ్చడానికి చూస్తారు అ॥కార్య 5:1–6

**16. పరిశుద్ధాత్మ నడిపింపు :**

1. పేతురును ఆత్మ – భేదము చేయక వారితో వెళ్లుమని పరిశుద్ధాత్మ చెప్పెను. అందువలన కొర్నేలి కుటుంబము వారికి రక్షణ కలిగెను. అ॥కార్య 11:12
2. ఫిలిప్పునకు ఆత్మ రథము యొద్దకు వెళ్లుమని చెప్పెను. ఫిలిప్పు ఆత్మను అనుసరించి నడిచెను గనుక నపుంసకునికి రక్షణ కలిగెను. అ॥కార్య 8:29,38,39
3. ఆసియాలో వాక్యం చెప్పవద్దని పరిశుద్ధాత్మ ఆటంకపరచుట వలన గలతీ వెళ్లారు. వేరొక స్థలమునకు యషువ ఆత్మ వెళ్లన్యిలేదు. అ॥కార్య 16:6–8
4. అంతియొకయలోన్ను సమాజంలో ప్రవక్తలు, బోధకులు ఉపవాసంతో ఎలోహీంను సేవించుచుండగా పరిశుద్ధాత్మ మాట్లాడి సౌలును – బర్నబాను ప్రత్యేకపరచుమని చెప్పెను. అ॥కార్య 13:1–4
5. అంతియొకయ, సిరియ, కిలికియ, సమాజములలో ఉన్న అన్యజనులకు అవశ్యమైన వాటి కంటె ఎక్కువైన భారము మోపకూడదని అపోస్తలులకును, పరిశుద్ధాత్మకును తోచెను. అనగా పరిశుద్ధాత్మ అపోస్తలుల నిర్ణయంతో ఏకీభవించింది. (అ॥కార్య 15:29)
6. ఏథెన్సు పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచినప్పుడు సౌలునకు ఆత్మ పరితాపము కలిగించెను అ॥కార్య 17:16
7. వాక్యము చెప్పుటకు సౌలునకు ఆత్మ ఆతురత కలిగించెను అ॥కార్య 18:5
8. అపొల్లో కొద్ది విషయములు మాత్రమే తెలిసినవాడైనను, ఎలోహీం మార్గము విషయమై ఉపదేశమును పొంది ఆత్మయందు తీవ్రపడెను (అ॥కార్య 18:25)
9. సౌలునకు పరిశుద్ధాత్మ ప్రతీ పట్టణములోను బంధకములు, శ్రమలు అతని కొరకు కాచుకొని యున్నావని తెలియజేయుచు వచ్చెను అ॥కార్య 20:23. అగబు ద్వారా కూడా తెలియజేయబడెను. అ॥కార్య 21:11
10. పరిశుద్ధాత్మ సర్వ సత్యములోనికి నడిపించును. యోహాను 16:7,8
11. పరిశుద్ధాత్మ గద్దించి శపించును. అ॥కార్య 13:9
12. పరిశుద్ధాత్మలో ఆనందం, నిరీక్షణ, సమాధానం ఉంది. రోమా 15:13
13. పరిశుద్ధాత్మలో ఆనందం ఉంది. లూకా 10:21, అ॥కార్య 13:52
14. పరిశుద్ధాత్మలో ధైర్యం ఉంది. అ॥కార్య 4:13+31
15. పరిశుద్ధాత్మకు ఆత్మ ఫలములున్నవి. గలతీ 5:22
16. పరిశుద్ధాత్మలో ఆత్మవివేచన ఉంది. హృదయరహస్యములను గుర్తించును. అ॥కార్య 5:1–6
17. పరిశుద్ధాత్మ ఎదుటివాని హృదయంలోని కుయుక్తి, కుట్ర, దగాకోరుతనం, మోసం, మొ॥నవి గుర్తించును. లూకా 22:21–23
18. పరిశుద్ధాత్మ అపోస్తలులచేతులుంచుట వలన వచ్చును. అ॥కార్య 8:17, 19:5.

చాలామంది పెద్ద పెద్ద బోధకులకు పరిశుద్ధాత్మ ఎలోహీం శక్తి అని తెలియక "పరిశుద్ధాత్మ దేవుడు" అంటారు. త్రిత్వంలో మూడవ వ్యక్తిం అంటారు. అది 100% అబద్ధం. పరిశుద్ధాత్మ ఎలోహీం శక్తి. పరిశుద్ధాత్మ ఎలోహీం కాదు. యషువ మెస్సీయ ఊది పరిశుద్ధాత్మను యిచ్చాడు. గాలివంటి యొక బలమైన ధ్వని స్వరము పరిశుద్ధాత్మ పొందుతున్నామంటూ ఎగిరి గంతులు వేయడం, అర్థంకాని నత్తి మాటలు మాట్లాడటం, బట్టలు కానకుండా గంతులు వేయడం మొ॥నవి అన్నీ సాతాను చేష్టలు. అది ఒకరకం పూనక ఆత్మ (2దిన 23:14) ఓ, నా కుమారుడా! ఓ, నా కుమార్తె! అని గుండెలు బాదుకొని సోదెవల్లించేవన్నీ దయ్యాలే. పెంతెకోస్తు సంఘాలలో ఇవి సేన దయ్యాల్లా ఎక్కువే ఉన్నాయి. సత్యం చెప్పితే నమ్మవు గాని ఎగిరి గంతులు వేయమంటే సూపర్‌గా వేస్తాయి. భాషలు మాట్లాడేవారు అర్థం చెప్పాలి. పెంతెకోస్తు సంఘాలని బోర్డులు తగిలించుకున్న వారిలో దయ్యం తాండవమాడుతుంది. డ్రమ్ము కొడితే ఎగరడం, డ్రమ్ము కొట్టడం ఆపేస్తే మానెయ్యడం సాతాను శక్తులను ఋజువు చేస్తుంది. తల విరబోసుకుని గంతులు వేయడం ఆత్మ లక్షణం కాదు. అది దురాత్మ పీడితం. పరిశుద్ధాత్మ చాలా విలువైనది. పైవాక్య లక్షణములను కలిగి ఉంటుంది. గనుక అట్టి పరిశుద్ధాత్మను పొంది, సత్యము నుండి సర్వ సత్యములోనికి ఎదిగి పరలోక రాజ్య వారసులు కండి. మెస్సీయ అట్టి ఆత్మ మీకు దయచేయును గాక.

# ఎందుకు ద్వేషిస్తారు?

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

**అపహాసకులను గద్దిస్తే ద్వేషించబడతారు :**
అపహాసకుని గద్దింపకుము, గద్దించిన యెడల వాడు నిన్ను ద్వేషించును. సామెతలు 9:8

**కీడు ప్రకటిస్తే ద్వేషించబడతారు :**
అతడు నన్ను గూర్చి మేలు ప్రకటింపక కీడే ప్రకటించును గనుక అతనియందు నాకు ద్వేషముకలదని చెప్పెను. 1 రాజులు 22:8

**లోక సంబంధులు కాకపోతే ద్వేషించబడతారు :**
నేను మిమ్మును లోకములోనుండి ఏర్పరచుకొంటిని : అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది యోహాను 15:19

**వాళ్ళక్రియలు చెడ్డవని చెబితే ద్వేషించబడతారు :**
దాని క్రియలు చెడ్డవని నేను దానిని గూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను గనుక అది నన్ను ద్వేషించుచున్నది. యోహాను 7:7

**బీదవారైతే ద్వేషించబడతారు :** దరిద్రుడు తన పొరుగువానికి అసహ్యుడు. సామెతలు 14:20

**ఆయన నామము నిమిత్తము ద్వేషించబడతారు :**
మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషించబడుదురు. మత్తయి 10:22

**వాళ్ళ పాపంలో పాలిభాగస్తులు కాకపోతే ద్వేషించబడతారు :**
అపరిమితమైన ఆ దుర్వ్యాపారమందు తమతో కూడా మీరు పరుగెత్తక పోయినందున వారు ఆశ్చర్యపడుచు మిమ్మును దూషించుచున్నారు. 1 పేతురు 4:4

**యావె జ్ఞానము, తోడు ఉంటే ద్వేషించబడతారు :**
అతని కలలనుబట్టియు, అతని మాటలనుబట్టియు అతని మీద మరింత పగపట్టిరి. ఆది 37:8

**ఉత్తమమైన దానిని అనుసరిస్తే ద్వేషించబడతారు :**
నేను ఉత్తమమైనదానిని అనుసరించుచున్నందున వారు నాకు శత్రువులైరి. కీర్తనలు 38:20

**సత్యము మాట్లాడితే ద్వేషించబడతారు :** నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా? గలతీ 4:16

మనుష్యుల మధ్య ద్వేషించబడుచున్నందుకు గాని లేక చెడు ప్రచారం చేయబడుచున్నందుకు గాని నిజమైన యావెజనుడు బాధపడడు. ఎందుకంటె "మనుష్యులందరూ మిమ్మును కొనియాడునపుడు మీకు శ్రమ" (లూకా 6:26) అనే సంగతి అతనికి తెలుసు. సత్యాన్ని సత్యముగా బోధించేవారికి ఏమి జరుగుతాదో ఈ క్రింది వచనములు చెప్తున్నాయి. "మనుష్యకుమారుని నిమిత్తము మనుష్యులు మిమ్మును ద్వేషించి, వెలివేసి, నిందించి, మీ పేరు చెడ్డదని కొట్టివేయునపుడు మీరు ధన్యులు." (మత్తయి 5:11) ఈ విధంగా మంచి ప్రవక్తలకు జరిగినదట. అబద్ధబోధకులనైతే బిరుదులతో సత్కరిస్తారు, పూలమాలలు వేసి శాలువాలు కప్పుతారు, పొగుడుతారు, పూజిస్తారు. నిజమైన సేవకులు లూకా 17:10 వలె ఉండవలసినదే, నిజమైన సేవకులకు ఈ లోకము యోగ్యమైనది కాదు. హెబ్రీ 11:35–38. బైబిల్లో ఉన్నది ఉన్నట్లుగా బోధించేవారికి శత్రువులు ఖచ్చితంగా ఉంటారు. లేకపోతే అది సత్యమైన బోధ కానట్టేలెక్క. మెస్సీయకు, అపోస్తలులకు శత్రువులున్నారు. ఈ శత్రువుల వలన అనేకమైన శోధనలు, బాధలు యావెజనులు అనుభవించారు. జయించినవారు కొంతమంది బాధింపబడి మరణమొందినవారు కొంతమంది ఉన్నారు. శత్రువు లేని బోధ సాతానుబోధయే. శత్రువు ఉండాలి. అప్పుడే యావెజనుడు మరియెక్కువగా బలపడి (అ॥కార్య 9:21) బహుధైర్యముగా బోధచేయగలరు.

1. ఫరో లేకపోతే మోషేకు విలువ ఉండేది కాదు. రోమా 9:17
2. ఇస్కరియోతు యూదా లేకపోతే మెస్సీయ వచ్చిన పని జరిగేది కాదు.
3. సాతాను, సాతానుబోధకులు లేకపోతే నిజమైన బోధకులెవరో జనులకు తెలియదు.

అందుకే నిజమైన బోధకులు తఱచుగా ద్వేషించబడుచూ ఉంటారు. మెస్సీయ, అపోస్తలులు అదేవిధముగా ద్వేషించబడి వారి వారి సేవలను ప్రజలకొరకు చేయుట జరిగినది. నిజసేవకులకును అదే మాదిరి.

# యషువ మెస్సీయ కాడా -3 సీరియల్

యెషయా 53వ అధ్యాయమంతా మెస్సీయను గూర్చి ప్రకటింపబడినది. అయితే లేఖనములెరుగని యూదులు అది ఇశ్రాయేలు జనాంగమునకు / దేశమునకు మాత్రమే అని వక్రీకరిస్తారు. ఎక్కడెక్కడ మెస్సీయకు సంబంధించిన ప్రవచనములున్నవో అక్కడ వాటికి వారు తప్పుడు అర్థములు చెప్పడానికి చాలా ప్రయాసపడతారు. కాని వారి అర్ధములు / వ్యాఖ్యానములు లేఖనములకు సరిపోవు. ఔట్‌లైన్‌గా 53వ అధ్యాయంలోని మెస్సీయ ప్రవచనములు యషువ జీవితమునకు ఎలా సరిపడినవో యిపుడు చూద్దాం!

| | | | |
|---|---|---|---|
| 1. | యెషయా 53:1 | తెలియజేసిన సమాచారం నమ్మకపోవడం | యోహాను 12:37-43 |
| 2. | యెషయా 53:1 | యావె బహువు అంటే యావె మాత్రమే | యెషయా 59:14-16 |
| 3. | యెషయా 53:2 | యషువ పెరిగిన స్థితి | లూకా 2:7, ఫిలిప్పీ 2:7-8 |
| 4. | యెషయా 53:3 | యషువ తృణీకరించబడుట | లూకా 4:28 |
| 5. | యెషయా 53:3 | యషువ విసర్జింపబడుట | మత్తయి 27:21-23 |
| 6. | యెషయా 53:3 | యషువ వ్యసనాక్రాంతుడుగా | లూకా 19:41,42 |
| 7. | యెషయా 53:3 | మనుష్యుడు చూడనొల్లనివాడుగా | మార్కు 14:50-52 |
| 8. | యెషయా 53:4 | రోగులను బాగుచేసే పరిచర్య | లూకా 6:17-19 |
| 9. | యెషయా 53:4 | వ్యసనములను సహించువానిగా | 1పేతురు 2:24 |
| 10. | యెషయా 53:4 | మొత్తబడిన వానివలె ఉండుట | మత్తయి 27:41,42 |
| 11. | యెషయా 53:5 | మానవపాపముల నిమిత్తం గాయపర్చబడుట | లూకా 23:33 |
| 12. | యెషయా 53:5 | దోషములనుబట్టి నలుగగొట్టబడుట | మత్తయి 27:26 |
| 13. | యెషయా 53:5 | సమాధానార్థమైన శిక్ష అనుభవించుట | కొలస్సీ 1:20 |
| 14. | యెషయా 53:5 | మన స్వస్థత నిమిత్తమై యషువ పొందిన దెబ్బలు | 1పేతురు 2:24 |
| 15. | యెషయా 53:6 | అందరి దోషము యషువ భరించుట | గలతీ 1:4, 1యోహాను 4:10 |
| 16. | యెషయా 53:7 | బాధింపబడి దౌర్జన్యము నొందుట | మత్తయి 27:27-31 |
| 17. | యెషయా 53:7 | బాధింపబడుతూ నోరుతెరువకుండుట | మత్తయి 27:12-14 |
| 18. | యెషయా 53:7 | వధకు తేబడిన గొఱ్ఱెపిల్ల | యోహాను 1:29 |
| 19. | యెషయా 53:8 | అన్యాయపు తీర్పు నొందుట | మత్తయి 26:47, 27:31 |
| 20. | యెషయా 53:8 | అన్యాయపు తీర్పు నొందుట | యోహాను 18:13-22 |
| 21. | యెషయా 53:8 | యషువ చంపబడుట | మత్తయి 27:35 |
| 22. | యెషయా 53:8 | జనుల అతిక్రమముల కొరకు చనిపోవుట | 1యోహాను 2:2 |
| 23. | యెషయా 53:9 | భక్తిహీనులతో యషువకు సమాధి | మత్తయి 27:57 |
| 24. | యెషయా 53:9 | ధనవంతునియొద్ద ఉంచబడుట | మత్తయి 27:57 |
| 25. | యెషయా 53:9 | అన్యాయము లేనివాడు | మార్కు 15:3 |
| 26. | యెషయా 53:9 | ఆయన నోట కపటము లేదు | యోహాను 18:38 |
| 27. | యెషయా 53:10 | మానవుని పట్ల యావె చిత్తము నెరవేరుట | యోహాను 18:11 |
| 28. | యెషయా 53:10 | అపరాధ పరిహారార్థ బలి అవ్వుట | మత్తయి 20:28 |
| 29. | యెషయా 53:10 | తిరిగిలేచి దీర్ఘాయుష్మంతుడగుట | మార్కు 16:16 |
| 30. | యెషయా 53:10 | యషువ అభివృద్ధినొందుట | యోహాను 17:1-5 |
| 31. | యెషయా 53:11 | యావె సంతోషపడుట | యోహాను 12:27 |
| 32. | యెషయా 53:11 | ఎలోహీం సేవకునిగా కనిపించుట | రోమా 5:18-19 |
| 33. | యెషయా 53:11 | మనుష్యులను నిర్దోషులుగా చేయుట | రోమా 5:8-9 |
| 34. | యెషయా 53:11 | జనుల దోషములను భరించినవాడు | హెబ్రీ 9:28 |
| 35. | యెషయా 53:12 | బలినిబట్టి ఆయనను హెచ్చించుట | మత్తయి 28:18 |
| 36. | యెషయా 53:12 | జనులకోసం ప్రాణం ధారబోసినవాడు | లూకా 23:46 |
| 37. | యెషయా 53:12 | అతిక్రమకారులలో ఒకడుగా ఎంచబడెను | లూకా 23:32 |
| 38. | యెషయా 53:12 | ప్రాణము ధారబోసెను | 1 యోహాను 2:2 |
| 39. | యెషయా 53:12 | అనేకుల పాపములను భరించినవాడు | 2కొరింధి 5:21 |
| 40. | యెషయా 53:12 | తిరుగుబాటుదారుల గూర్చి విజ్ఞాపన చేసినవాడు | లూకా 23:34 |

ఇది యెషయా 53వ అధ్యాయంలోని సత్యము అందుకే ఈ సత్యమును బయటకు రానివ్వకుండా కప్పిపుచ్చుటకొరకే యూదులు వారు చదివే **హఫ్తార** లో యెషయా 53వ అధ్యాయం తొలగించివేసినారు.

యెషయా 53:10 లో అపరాద పరిహారార్థబలి అనేమాట హెబ్రీలో లేదని ఒకతను అన్నాడు. ఏ హెబ్రీ బైబిల్లో లేదో నాకు ప్రూఫ్ ఫోటోస్టాట్ తీసి యివ్వమని అడిగాను. ప్రూఫ్ అతని దగ్గర లేదట. నీకు ఆ విషయం ఎవరు చెప్పారో వారి దగ్గరకు వెళ్లి ప్రూఫ్ తీసుకొచ్చి మాట్లాడమన్నాను. యెషయా 53:10లో అపరాదపరిహారార్థబలి అనే మాట ASHAM అని ఉంది. అది 49 సార్లు తోరాలో వ్రాయబడింది. గనుక మీకు ప్రూఫ్ కావాలంటే ఇంటర్‌నెట్ లోని మా డిస్‌కషన్ ఫోరంలోకి వెళ్లి చూసుకోవచ్చును. ఎవరో ఏదో చెబితే నమ్మడం కాదు. దాని ఆధారాలు చూసి, చూసాక కూడా దానిని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమ్మవలసి ఉంది. వాక్యము సత్యమే గాని వాక్యానికి వ్యాఖ్యానం చేసేవారు + వారు చేసే వ్యాఖ్యానము కరెక్టు కాదు. అది విశ్వాసులు గ్రహించాలి అంతేగాని గుడ్డిగా నమ్మి గుడ్డివారై ఎదుటివారిని గుడ్డివారిగా చేయడాన్ని ప్రయత్నించకూడదు.

ఇదే సిద్దాంతాన్ని నమ్మిన ఇంకొకతను **అల్మా** అంటే పెండ్లి అయిన స్త్రీయే అని మోటుగా ఘాటుగా వాదించడం మొదలెట్టాడు. ఈ తప్పుడు సిద్దాంతమును నమ్మిన వీరి పితరులు మన అపోస్తులులతో కూడా విశేషవివాదము తర్కము పెట్టుకున్నారని (అ॥కార్య 15:2) మనకు వివరిస్తుంది. గనుక డిబేట్స్ అంటే వీరికి చాలా యిష్టం.

సరే, నీవన్నట్లు **అల్మా** అంటే పెండ్లి అయిన స్త్రీ (యువతి) అనే అనుకుందాం. ఈ మాట హెబ్రీ బైబిల్లో ఎన్నిసార్లు ఉందో నీకు తెలుసా? 7 సార్లు ఉంది (**ఆది 24:43, నిర్గమ 2:8, కీర్తనలు 68:25, సామెతలు 30:19, ప॥గీ 1:3, 6:8, యెషయా 7:14**) ఇప్పుడు చూడు **ఆది 24:43** లోని ఈ అల్మా ఎవరు? రిబ్కా. అయితే రిబ్కా పెండ్లి అయిన యువతా? అంటే పెండ్లి అయిన రిబ్కాను ఎలియాజరు వచ్చి ఇస్సాకుకు పెండ్లి చేయడాన్ని ( రెండవ పెండ్లి చేయడానికి ) తీసుకెళ్తున్నాడంటావా? చెప్పు దీనికి సమాధానం అంటే ఇంకేముంది? ఇలా ఉంటాయి ఈ చచ్చు-పుచ్చు బోధకుల వ్యాఖ్యానాలు. వీళ్ళ తప్పుడు బోధను అమాయక విశ్వాసులు, వాక్యజ్ఞానం లేనివారు విని మోసపోతూ ఉంటారు. వాస్తవానికి వారు వీరు చెప్పిన మాటలను వాక్యంలో పరిశీలించరు. అందుకే మోసపోతున్నారు. వాళ్లను మోసం చేసి వీళ్ళు క్యాష్ చేసుకుంటున్నారు. గనుక సహోదరులారా! యిలాంటి తప్పుడు బోధలు / బోధకుల విషయమై జాగ్రత్తగా ఉండండి.

నిబంధన అనేది రక్తముతో ముడిపడి ఉన్న సంగతి తెలియని బోధకులు, నిబంధన అంటే ధర్మవిధులు హృదయం మీద వ్రాయడం అని వంకర వ్యాఖ్యానాలు చేస్తున్నారు. చూడండి, చదవండి నిర్గమ 24:4-11. యావె మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని మోషే చెప్తున్నాడు. ఇదే విషయాన్ని క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యషువ మెస్సీయ పాపక్షమాపణ కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము అంటూ మోషేవలె ప్రజల పాపములు ప్రక్షాళన కోసం రక్త ప్రోక్షణ చేస్తున్నాడు. మత్తయి 26:28, మార్కు 14:24, లూకా 22:20, 1కొరింధి 11:25, 2కొరింధి 11:25, 2కొరింధి 3:6 హెబ్రీ 9:11-22. రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదని తోరా చెప్తుంటే, ప్రార్థన చేసుకుంటే పాపాలు క్షమించివేయబడతాయని సాతాను బోధచేస్తున్నారు. బలిలేకుండా పాపక్షమాపణ లేదు. రానున్న సంచికలలో "రక్షణ - రక్తం" చదవండి. ఎదుటివారిని మోసగించడాన్ని 27 పుస్తకాలలో వాక్యాలు వ్రాస్తారు కాని అవి వారు నమ్మరట. చూడండి వాళ్ళ నక్కజిత్తుల బోధ. గనుక సహోదరులారా! వాళ్ళబోధలు విని మీరు నరకపాత్రులు కావద్దు.

వెనుకటికి ఎవడో మోసగాడు రోల్డ్‌గోల్డ్ చైనుని బంగారపు చైను అంటూ మోసగించడం మొదలెట్టాడట. దాని తళతళలు చూసిన చాలామంది నిజంగా బంగారపు చైను అనుకున్నారట. అది గోల్డ్ లేక రోల్డ్‌గోల్డ్ తేల్చవలసింది కంసాలివాడు, (యిర్మియా 6:27-30). అదే విధంగా ఏ సిద్దాంతాన్నైనా తేల్చవలసింది వాక్యము.

**ఉదా:** చూడండి: యోవేలు 2:28-32 ఈ ప్రవచనము అ॥కార్య 2:17-21 పెంతెకోస్తు దినమున నెరవేర్చబడింది. కాని మీరు తోరాలో చూస్తే భవిష్యత్తులో జరుగబోతునట్టుగానే ఉంది. చదవండి. అది జరిగింది, జరిగిపోయిందని అపోస్తలుల బోధ ద్వారా మనకు గ్రహ్యమౌతుంది. అదే రీతిలో హోషేయ 6:2 యషువ మెస్సీయ పునరుత్థానం గూర్చినది. అది జరిగినది, జరిగిపోయినది. భవిష్యత్తులో జరగబోతున్నట్టుంది. అదే రీతిగా మలాకీ 3:1, మీకా 3:2 మొ॥గునవి మెస్సీయలో నెరవేరినవి. అపోస్తలులు వ్రాసిన పుస్తకములు (27) నమ్మని మూర్ఖులకు ఈ విషయములు ఏమి తెలుస్తాయి? అందుకే వీరు వంకర వ్యాఖ్యానములు చేస్తున్నారు. జరిగిపోయినవాటిని జరుగవలసి ఉన్నవని; జరుగుతున్నవాటిని గూర్చి మాట్లాడకుండా; జరుగబోవువాటిని నమ్మకుండా యూదులు నాటకాలు ఆడుతున్నారు. వాళ్లనాటకాలే ఈనాడు మనమధ్య కొందరు ఆడుతున్నారు గనుక, ఏది జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతుంది, రేపు ఏమి జరుగుతుంది? అనునది మనము చాలా జాగ్రత్తగా పరిశీలించి తెల్సుకోవలసి ఉంది.

- యోసేపు ద్విభాషియై సహోదరుల మోసమును గ్రహించాడు.
- సోలోమోను జ్ఞానియై డూప్లికేట్ తల్లిని పసిగట్టాడు
- దావీదు ఆత్మజ్ఞానంతో నటించు తెకోవస్త్రీని గ్రహించాడు.
- కండ్లుకానరాని అహీయా ప్రవక్త యరోబాము భార్యను గుర్తించాడు

అదేవిధంగా మీరు కూడా పరిశుద్ధాత్మ జ్ఞానంతో పసిగట్టండి. వాక్యాన్ని పరిశీలించండి. దొంగబోధకులను అరికట్టండి.

# యావె - యషువ ఇద్దరు కాదు ఒక్కరే.

తోరాలో యావె గా పిలువబడిన ఆయనే రెండువేల సం॥ల క్రిందట (B.C 04- A.D.31) యషువగా వచ్చాడు. యావె ఒకరు యషువ ఇంకొకరు కాదు. లోక పాపమును మోసుకొనుపోవు ఎలోహీం గొర్రెపిల్లగా పిలువబడ్డ యషువయే మెల్కిసెదెకు క్రమముచొప్పున ప్రధానయాజకుడు. గొర్రెపిల్ల - ప్రధానయాజకుడు ఆయన ఇద్దరు కాదు. 200 బిరుదులతో పిలువబడ్డ మెస్సీయ 200 మంది వ్యక్తులు కాదు.

1. **సృష్టికర్త**
   ఆది 1:1, 2:7, యోబు 33:4, కీర్తనలు 33:6, యెషయా 40:28,44,24, 45:11,18, యోబు 9:8, మలాకీ 2:10
2. **నేను నేనే**
   నిర్గమ 3:13,14, యెషయా 43:10,11,25
3. **ఆదియు అంతము**
   యెషయా 4:14, 44:6-8
4. **గొఱ్ఱెల కాపరి**
   కీర్తనలు 23:1, 100:3 యెషయా 40:11
5. **విమోచకుడు**
   యెషయా 43:14, 44:6, 47:4, 49:26
6. **రక్షకుడు**
   యెషయా 35:4, 45:21, 49:25,26
7. **రాజు**
   కీర్తనలు 24:7-10, 74:12, మీకా 2:13, యిర్మియా 10:10, జెకర్యా 14:9, యెషయా 46:4
8. **బండ**
   కీర్తనలు 18:2, 31:3, 78:35, 89:26, యెషయా 17:10, 28:16 సంఖ్యా 20:8-11
9. **తండ్రి కుమారుడు**
   యెషయా 9:6, కీర్తనలు 2:7,12, 89:6, సామెతలు 30:4, మలాకీ 2:10
10. **మధ్యవర్తి**
    యెషయా 2:4, 59:16, యోబు 9:33, మీకా 4:2,3
11. **దిగివచ్చినవాడు**
    ఆది 3:8, 11:5,7, 14:18,19, 18:10-15,21, 33, నిర్గమ 3:6-8,14, సంఖ్యా 11:25, 12:5, 2కొరింధి 16:32,33, యెషయా 31:4, 35:4, 64:1-4
12. **ఉపదేశకుడు**
    యెషయా 54:13
13. **భర్త**
    యెషయా 54:5

**మనకు ఒకే ఒక్క ఎలోహీం ఉన్నాడు:**

ఆదికాండము 1:1
యోహాను 1:1,12
నిర్గమ 20:1:4
ద్వితీ 5:6-8
మలాఖీ 2:10
మార్కు 12:28-32
రోమా 3:30
1కొరింధి 8:4,6
1కొరింధి 12:6,7
గలతీ 3:20
ఎఫెసీ్స 4:6
1తిమోతి 2:5
యాకోబు 2:19
ప్రకటన 4:8

1. **సృష్టికర్త**
   యోహాను 1:10, 1కొరింధి 8:6, ఎఫెసి 3:9 కొలస్సి 1:12ı17, హెబ్రీ 1:8-12, ప్రకటన 4:8-11, 10:6, 14:6,7, 21:5-7, 22:3
2. **నేను నేనే**
   యోహాను 8:24-28, 18:5-8, ప్రకటన 1:17,18
3. **ఆదియు అంతము**
   ప్రకటన 1:8,18, 22:13
4. **గొఱ్ఱెల కాపరి**
   యోహాను 10:8-10, 1పేతురు 2:25 5:4, హెబ్రీ 13:20
5. **విమోచకుడు**
   లూకా 24:21, గలతీ 3:14, 1తిమోతి 2:6
6. **రక్షకుడు**
   లూకా 2:10,11, యోహాను 4:42, 1తిమోతి 1:1
7. **రాజు**
   మత్తయి 2:2, లూకా 19:38, 23:3,38, యోహాను 18:37, 19:14,21
8. **బండ**
   మత్తయి 16:18, అ॥కార్య 4:11, 1కొరింధి 10:4, ఎఫెస్సీ 2:20, 1పేతురు 2:6
9. **తండ్రి కుమారుడు**
   మత్తయి 11:27, లూకా 10:22, యోహాను 8:19, 10:30, 14:7-10, జెకర్యా 14:9
10. **మధ్యవర్తి**
    1తిమోతి 2:5, గలతీ 3:20, యోహాను 16:26
11. **దిగివచ్చినవాడు**
    యోహాను 3:13,31, 6:41,42,62, 8:23
12. **ఉపదేశకుడు**
    యోహాను 6:45, 7:16,17
13. **భర్త**
    ఎఫెసీ్స 5:23

**యషువ మెస్సీయయే ఆ ఎలోహీం:**

యెషయా 7:14
యెషయా 9:6
యోహాను 1:1,14
మీకా 5:2
యోహాను 1:1,14
యోహాను 8:24,58,59
యోహాను 14:6-11
2కొరింధి 5:19
1తిమోతి 3:16
మత్తయి 1:22,23
అ॥కార్య 20:28
యోహాను 10:33

గనుక మనకు ముగ్గురు దేవుళ్ళు త్రిత్వం, లేక ఇద్దరు దేవుళ్ళు దిత్వం, లేదని గ్రహించండి. యషువ మెస్సీయ నిన్న నేడు నిరంతరం ఏకరీతిగా ఉన్నాడని గ్రహించుట సత్యము. హెబ్రీ 13:8, యషువ మెస్సీయ మీ కన్నులను తెరచి ఈ సత్యమును గ్రహింపచేయును గాక. హల్లెలూ**యు** అనగా **"యు"** ను స్తుతించుడి అని అర్థం. **యు అనగా యావె/యషువ అని అర్థం.** దీనినిబట్టి యషువమెస్సీయ నామము ఎంత పురాతనమైనదో అందరూ ఎలా తెలియకుండానే ఆ నామాన్ని స్మరిస్తున్నారో గదా!

## పెంతెకోస్తు పండుగకు ఆహ్వానము

**పెంతెకోస్తు పండుగ 2009 సం॥రం మే 31 ఆదివారమున** వచ్చినది. కావున పరమతండ్రియైన యావె నియామక కాలములననుసరించి పండుగను ఆచరించువారు ఆ తేదీకి మలికిపురం రావలసినదిగా తెలియపర్చుచున్నాము.

- ఎడిటర్

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved